**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 26 నవంబరు, 2022.

**రుషికొండ తవ్వకాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాస్తవాలు వెల్లడించాలి.**

విశాఖలోని రుషికొండను సందర్శించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అనుమతించడంలేదో వివరణ ఇవ్వాలని, పర్యావరణాన్ని ధ్వంసం చేసే అనుమతులు కేంద్రం ఎలా ఇచ్చిందో సమాధానం చెప్పాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. పర్యావరణానికి భంగం కలిగించి, విశాఖ రుషికొండ మొత్తం తవ్వి, ధ్వంసం చేసి ప్రైవేటుకు అప్పజెప్పే యత్నాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

ప్రభుత్వం చేస్తున్న నిర్మాణాలను చూడడానికి ఎందుకు ప్రభుత్వం అనుమతించడంలేదు? ప్రతిపక్షాలను ఎందుకు అరెస్టులు చేస్తోంది? సందర్శించాలంటే ఎందుకు కోర్టు అనుమతులు తీసుకోవాలి? అసలు అక్కడేం జరుగుతోంది వంటి అనేక అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాము. రుషికొండపై ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పునర్నిర్మిస్తున్న బీచ్ రిసార్టు ప్రాజెక్టు అడ్డగోలుగా నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నప్పటికీ, కోర్టులు చీవాట్లు పెట్టినప్పటికీ రాష్ట్ర మంత్రులు అడ్డగోలు వాదనలు చేయడం గర్హనీయం.

రుషికొండ బీచ్ నిర్వహణ ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పాలనే దురుద్దేశ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టే దాగుడుమూతలు ఆడుతోంది. సముద్ర తీరంలో రుషికొండ బీచ్ సామాన్యులకు, పర్యాటకులకు, పేదలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని ఇస్తున్నది. పర్యావరణానికి నష్టం కలిగించే అనుమతులు కేంద్రం హడావిడిగా ఎందుకిచ్చిందో వివరణ ఇవ్వాలి.

మరోవైపు రుషికొండ ప్రాంతంలో సర్వే నెం. 29/1లో 4.97 ఎకరాలు ప్రభుత్వ భూమి భూ కబ్జాదారుల చేతిలో ఉన్నప్పటికీ కిమ్మనకుండా స్థానిక ఎమ్మెల్యే వత్తాసు పలకడం అన్యాయం. అధికారులు సర్వే చేసి నివేదిక ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు.

రుషికొండ తవ్వకాలపై ప్రజలకు, రాజకీయ పార్టీలకు ఉన్న అనుమానాలపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సందర్శనకు ఎటువంటి ఆటంకాలు కల్గించకుండా ప్రజలకు వాస్తవాలు వెల్లడించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి